మువ్వన్నెల జెండా రెపరెపలు

వాడవాడలా ఘనంగా స్వాతంత్య్ర వేడుకలు


వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వెలంపల్లి, కార్పొరేటర్లు


కొత్తపేట పోలీస్‌స్టేషన్‌లో జెండా ఆవిష్కరణ


పాలప్రాజెక్టులో జెండా ఆవిష్కరిస్తున్న చలసాని


ఇంద్రకీలాద్రిపై జెండా ఆవిష్కరిస్తున్న ఈవో భ్రమరాంబ, చైర్మన్ రాంబాబు


గౌరవ వందనం స్వీకరిస్తున్న మేయర్ భాగ్యలక్ష్మి, కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్


కేబీఎన్ కళాశాలలో పతాకావిష్కరణ చేస్తున్న డాక్టర్ నారాయణరావు


ఆర్సీఎం పాఠశాలలో వందనం చేస్తున్న పుణ్యశీల, మనోజ్ కొఠారి, మండేపూడి ఛటర్జీ


జెండా ఆవిష్కరిస్తున్న గౌస్‌మొహిద్దీన్


జెండా ఆవిష్కరిస్తున్న రెహమతున్నీసా


భాష్యం స్కూల్‌లో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో బాపతి భార్గవి


సెయింట్ జాన్స్ స్కూల్ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థినులు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): పశ్చిమ నియోజకవర్గ వ్యాప్తంగా స్వాతంత్య్ర వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. రాజకీయ పక్షాలు, కార్మిక సంఘాలు, వ్యాపార సంఘాలు, మిత్ర బృందాలు, వివిధ సంస్థల ఆధ్వర్యంలో స్వాతంత్య్ర దిన వేడుకలను ఘనంగా నిర్వహించి స్వాతంత్య్ర ఉద్యమ ఘట్టాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు జాతీయ పతాకాలను ఆవిష్కరించి, స్వీట్లు, మిఠాయిలను పంపిణీ చేశారు. గాంధీ పార్కులోని వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్థానిక వెస్ట్ జోన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో ఏసీపీ కె.హనుమంతరావు, ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం విజయవాడ ప్రాంతీయ కార్యాలయంలో రీజనల్ డైరెక్టర్ డాక్టర్ కె.సుమలత జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. సహాయ సంచాలకులు డాక్టర్ ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు. కేబీఎన్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు, అధ్యాపకులు, విద్యార్థులు హాజరయ్యారు. పొట్టిశ్రీరాములు ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన వేడుకలను కళాశాల కార్యదర్శి పి.లక్ష్మణస్వామి ప్రారంభించారు. కార్యక్రమంలో కళాశాల కోశాధికారి కె.వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ జే.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. పంజా సెంటర్‌లోని ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి షేక్ ఆసిఫ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తారాపేటలోని సెయింట్ అంథోని ఆర్సీఎం హైస్కూల్‌లో జరిగిన వేడుకల్లో ఏపీ పారిశ్రామికాభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ బండి పుణ్యశీల, ఏపీ జైన్ కార్పొరేషన్ చైర్మన్ మనోజ్‌కొఠారి, స్థానిక కార్పొరేటర్ మండేపూడి ఛటర్జీలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. స్థానిక నెహ్రూబొమ్మ సెంటర్‌లో జరిగిన వేడుకల్లో కార్పొరేటర్ మరుపిళ్ల రాజేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్(వస్త్రలత), ఓల్డ్ ట్రాక్టర్ స్క్రాప్ మర్చంట్స్ అసోసియేషన్, ఓల్డ్ ఉడ్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే వెలంపల్లి ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. గణపతి రావురోడ్డులో 53వ డివిజన్ కార్పొరేటర్ మహాదేవు అప్పాజీరావు, పంజా సెంటర్‌లో 50వ డివిజన్ పార్టీ ఇన్‌ఛార్జి బంకా విజయ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు ఎమ్మెల్యే వెలంపల్లి హాజరై జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. కృష్ణవేణి హోల్‌సేల్ క్లాత్ మార్కెట్‌లో జరిగిన వేడుకల్లో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బచ్చు వెంకటప్రసాద్, వెలంపల్లి రాఘవ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రకీలాద్రిపై..

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపై స్వాతంత్య్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఘాట్‌రోడ్డులోని ఓం టర్నింగ్ వద్ద వేడుకలను నిర్వహించగా, చైర్మన్ కర్నాటి రాంబాబు, ఈవో భ్రమరాంబలు అమ్మవారి, భరతమాత, జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటాలకు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గౌరవ వందనాన్ని స్వీకరించిన అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేవస్థాన అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలి

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): స్వాతంత్య్రం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలని ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో భవానీపురం జిల్లా పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే వెలంపల్లి ఆవిష్కరించారు. జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నియోజకవర్గ పరిధిలోని 40 వ డివిజన్ బ్యాంక్ సెంటర్ వద్ద, 41వ డివిజన్ స్వాతి థియేటర్, 43వ డివిజన్ కార్పొరేటర్ కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో పాల్గొని జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. వెలంపల్లి పుట్టిన రోజు కావడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, కార్పొరేషన్ల డైరెక్టర్లు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భవానీపురం భాష్యం స్కూల్‌లో

గొల్లపూడి బైపాస్ రోడ్డులోని భాష్యం స్కూల్‌లో పాఠశాల పూర్వ విద్యార్థి, ఎంపీడీవో బాపతి భార్గవి పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్పొరేటర్ బాపతి కోటిరెడ్డి, జోనల్ ఇన్‌చార్జి పి.అరుణ, ప్రిన్సిపాల్ చంద్రయ్య ఉన్నారు

చిట్టినగర్ పరిధిలో..

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): చిట్టినగర్ పరిధిలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొత్తపేట పోలీస్ స్టేషన్ భవనంపై సీఐ సుబ్రహ్మణ్యం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎస్‌ఐలు, ఎఎస్‌ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ది కృష్ణా మిల్క్ యూనియన్(విజయ డెయిరీ)లో చైర్మన్ చలసాని ఆంజనేయులు జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. ఎండీ కొల్లి ఈశ్వరబాబు, పాలకవర్గ సభ్యులు చలసాని చక్రపాణి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. కేటీరోడ్డులోని సెయింట్ థామస్ స్కూల్, లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ ఫైన్ ఆర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ వ్యాపారవేత్త జూజురాం చౌదరి, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జోన్ పర్సన్ మీనవల్లి రాంబాబు, స్కూల్ ప్రిన్సిపాల్ రాజుడేవిడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

జాతీయ పతాకాల ఆవిష్కరణ

వించిపేట(విజయవాడపశ్చిమ): స్థానిక 49వ డివిజన్‌లో కార్పొరేటర్ బుల్లా విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే వెలంపల్లి, ఎమ్మెల్సీ రుహుల్లా, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్పొరేటర్ బుల్లా విజయ్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు గౌడుపేరు సుధీర్, నాయకులు చేపూరి శ్రీనివాసరావు, ప్రమీల పాల్గొన్నారు. వించిపేట 55వ డివిజన్ నైజాంగేటు సెంటర్‌లో జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ షేక్ గౌస్‌మొహిద్దీన్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఏనుగుల రమేష్, ఎండీ ఇక్బాల్, సల్మాసుల్తానా, సిద్దిక్, శ్రీను, కృష్ణారావు, జాన్, ప్రేమ్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.

వీఎంసీ ప్రధాన కార్యాలయంలో..

పటమట(విజయవాడతూర్పు): స్వాతంత్య్ర దినోత్సవాన్ని విజయవాడ నగరపాలక సంస్థ ఘనంగా నిర్వహించింది. నెహ్రూ భవన్‌లోని వీఎంసీ ప్రధాన కార్యాలయంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించి, వందనం సమర్పించారు. మేయర్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్య్రంలో అమరులైన వారి జీవితాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. నగర పౌరులు స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేలో పాల్గొనాలని కోరారు. కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ.. దేశ ఔనత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. ముందుగా గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. ఎన్‌సీసీ విద్యార్థులు నిర్వహించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఆయా విభాగాల్లో ఉత్తమ పనితీరు కనబర్చిన పలువురు అధికారులు, ఉద్యోగులు, కార్మికులకు సర్టిఫికెట్లను అందించారు. డెప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతు శ్రీశైలజ, ఏపీ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ బండి పుణ్యశీల, ఫ్లోర్ లీడర్లు వెంకట సత్యనారాయణ, బోయి సత్యబాబు, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అలీమ్, ఆయ విభాగం అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో మిన్నంటిన సంబరాలు

భవానీపురం(విజయవాడపశ్చిమ): గొల్లపూడి అట్కిన్‌సన్ హైస్కూల్‌లో జరిగిన వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరైన సీహెచ్ జాన్ సుందరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ రెవరెండ్ సిస్టర్ ఫాతిమా పావని విద్యార్థులు పాల్గొన్నారు. క్రాంబ్వే రోడ్‌లోని సెయింట్ జాన్స్ పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో రిటైర్డ్ సుబేదార్ మేజర్ వి.ప్రభాకర్, పాఠశాల కరస్పాండెంట్ సెక్రటరీ టీ సుమన్ త్యాగరాజ్ హాజరయ్యారు. ఇన్వెస్టర్స్ డే నిర్వహించి విద్యార్థులను నాలుగు హౌస్‌లుగా విభజించి బ్యాడ్జిల సెర్మనీ చేశారు. అకడమిక్ హెడ్ కల్యాణి, పావన దీప్తి, ప్రిన్సిపాల్ సుచరిత పాల్గొన్నారు. విద్యాధరపురం అరవింద వీధిలోని బెజవాడ రాజారావు హైస్కూల్‌లో కరస్పాండెంట్ బెజవాడ రాజారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్కూల్ సెక్రటరీ బెజవాడ శ్యామ్ ప్రకాష్, ప్రిన్సిపాల్ కెఎల్ ప్రసన్న, విశ్రాంత హెచ్‌ఎం సుబ్బారాయుడు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. గొల్లపూడిలోని జెకె గోజురా కరాటే అకాడమీ సత్యనారాయణపురం బ్రాంచిలో వేడుకలు ఘనంగా జరిగాయి. పోటీల్లో కరాటే విద్యార్థులకు పలు అవార్డులను గెలుచుకున్నారు. బ్రాంచి కోచ్ పీవీకెఎస్ హర్ష విజేతలను అభినందించారు. శివాలయం రోడ్డులోని నెల్లూరు రవీంద్రభారతి పాఠశాల వద్ద ప్రిన్సిపాల్ వాడపల్లి రాధ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

స్వీట్ల పంపిణీ..

భవానీపురం(విజయవాడపశ్చిమ): విద్యాధరపురం కుమ్మరిపాలెం సెంటర్, మల్లికార్జునపేటలో స్థానిక కార్పొరేటర్ షేక్ రెహమతున్నీసా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం పేదలకు చీరలు, పిల్లలకు స్వీట్స్ పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి షేక్ హయాత్ షరీఫ్, నాయకులు ఎస్‌కే నజీర్, బొమ్ము మధు, అండిమాని బాబ్జి, బీ శాంతి, రాంబాబు పాల్గొన్నారు.

ఆర్టీసీ హౌస్‌లో



బస్టాండ్(విజయవాడపశ్చిమ): ఆర్టీసీ హౌస్‌లో ఈడీ బ్రహ్మానందరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లాలోని వివిధ డిపోల్లో విధులు నిర్వహిస్తూ ఉత్తమ ప్రతిభను కనపర్చిన పలువురు డ్రైవర్లు, కండక్టర్‌లు, మెకానిక్‌లకు రివార్డు, ప్రశంసా పత్రాలను అందచేశారు. జిల్లా ప్రజారవాణాశాఖ అధికారి ఎం.ఏసుదానం, డెప్యూటీ సీటీఎం సుధాకర్, గవర్నర్‌పేట-1 డిపో మేనేజర్ కె.బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

జువెనైల్ హోమ్‌లో వాటర్ ప్లాంట్ ప్రారంభం



భవానీపురం(విజయవాడపశ్చిమ): విద్యాధరపురం కబేళా రోడ్‌లోని ప్రభుత్వ బాలుర పరిశీలనా గృహాన్ని (జువెనైల్ హోమ్) ఏపీ ట్రాన్స్‌కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ కెవీఎస్ చక్రధర్ బాబు(ఐఏఎస్), అడిషనల్ సెక్రటరీ వి.శ్రీనివాసరావు, కెనరా బ్యాంక్ జనరల్ మేనేజర్ పి.రవివర్మ, డెప్యూటీ జనరల్ మేనేజర్ రమేందర్ పాల్ సింగ్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యురాలు బీ రాధాకుమారి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా చక్రధర్ బాబు హోమ్‌లోని పిల్లల కోసం మినరల్ వాటర్ ప్లాంట్, టీవీని బహూకరించి ప్రారంభించారు. జువెనైల్ వెల్ఫేర్ శాఖ చీఫ్ ప్రొహిబేషన్ సూపరింటెండెంట్ మధుసూదనరావు, హోమ్ పర్యవేక్షణాధికారి పి.రామమోహన్‌రెడ్డి, ప్యానల్ లాయర్ విజయలక్ష్మి, ప్రొహిబేషన్ అధికారి హసన్ అలీ పాల్గొన్నారు.

గొప్ప దార్శనికుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్



వించిపేట(విజయవాడపశ్చిమ): గొప్ప దార్శనికుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని వన్‌టౌన్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మేదర సుధాకర్ అన్నారు. చిట్టినగర్‌లో పునర్నిర్మించిన అంబేడ్కర్ విగ్రహాన్ని మంగళవారం విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభించారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం వృద్ధులు, పిల్లలకు స్వీట్స్, పండ్లు పంపిణీ చేశారు. నాయకులు లకమాల రామారావు, చేపూరి శ్రీనివాసరావు, మాలమహానాడు రాష్ట్ర నాయకుడు దాసి జయప్రకాష్ కెనడి, దాసరి ఏసు, మేదర ప్రసాద్, నిర్మల్‌కుమార్, సాదు కొండలరావు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే వెలంపల్లి జన్మదిన వేడుకలు



తోపుడు బండ్లు అందజేస్తున్న ఎమ్మెల్యే వెలంపల్లి, ఎమ్మెల్సీ రుహుల్లా, మేయర్ భాగ్యలక్ష్మి, నాయకులు

భవానీపురం(విజయవాడపశ్చిమ): వైఎస్సార్ సీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను నియోజకవర్గ వ్యాప్తంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. అన్ని డివిజన్ల కార్పొరేటర్లు, పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేపట్టారు. కార్పొరేటర్లు మైలవరపు రత్నకుమారి, మైలవరపు మాధురి లావణ్య, షేక్ రెహమతున్నీసా, గోదావరి గంగ ఆధ్వర్యంలో వేర్వేరుగా నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పాల్గొని కేక్ కట్ చేశారు. పేదలకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. నాయకులు మైలవరపు దుర్గారావు, మైలవరపు కృష్ణ, వీరంకి సత్యనారాయణ, పెద్ది రాజారావు, రెడ్డిపల్లి రాజు, జీ రామదాసు, ఇనపకుర్తి రాము, ఏజీఎల్ నారాయణ, ముత్తా వాసు, బైపినేని కోటేశ్వరరావు, ముత్యాల రాంబాబు, దావాల బుజ్జి, సుంకర నారాయణ, నల్లం వాసు, గుండు లక్ష్మి, షేక్ హయాత్ షరీఫ్, నాయకులు ఎస్‌కే నజీర్, డీ రాము, ఏలూరు కిరణ్, దేరంగుల వెంకట రమణ, జోజి, వరకాల జోషి, కుంభా నాగేశ్వరరావు, విజయలక్ష్మి, దుడ్డుకూరి శివ, క్రాంతి, ఇంద్ర, పీ పాండు, పాల్గొన్నారు.

తోపుడు బండ్లు పంపిణీ

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): వైఎస్సార్ సీపీ నగర నాయకుడు రాయన నరేంద్రకుమార్ ఆధ్వర్యంలో నాగమ్మ సత్రం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురికి ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు తోపుడు బండ్లను పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డివిజన్ అధ్యక్షుడు వెన్నం రజనీకుమార్, ఆదిల్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మ సేవలో ఎమ్మెల్యే వెలంపల్లి

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు పుట్టిన రోజును పురస్కరించుకుని కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, ఈఈ కోటేశ్వరరావు ఎమ్మెల్యేకు సాదరంగా స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్న అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందచేయగా, చైర్మన్ అమ్మవారి చిత్రపటం తీర్థప్రసాదాలను అందించారు.


చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వెలంపల్లి, నాయకులు